# సిద్ధాంతం ముసుగులో రాజీ బాట

**మల్లోజుల వేణుగోపాల్ ప్రస్థానంపై మాజీ ఉద్యమకారుడు ఎరుకల రాజన్న విశ్లేషణ**

**అగ్ని ధార న్యూస్,(పెద్దపల్లి):**

దశాబ్దాల పాటు సాయుధ పోరాటమే సామాజిక మార్పుకు మార్గమని చెప్పిన నాయకత్వం, ఇప్పుడు ప్రజాస్వామ్య వ్యవస్థలో కలిసిపోవాలని పిలుపునివ్వడం తీవ్ర చర్చకు దారితీస్తోందని సామాజిక విశ్లేషకుడు, మాజీ ఉద్యమకారుడు ఎరుకల రాజన్న పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడిగా, పొలిట్‌బ్యూరో స్థాయిలో కీలక బాధ్యతలు నిర్వహించిన మల్లోజుల వేణుగోపాల్ గత ఏడాది విడుదల చేసిన 'సాయుధ పోరాట విరమణ' ప్రకటన అనేక ప్రశ్నలను లేవనెత్తుతోందన్నారు. భారతదేశంలో ఇకపై సాయుధ పోరాటం అవసరం లేదని, బ్యాలెట్ మార్గమే సరైన దారి అని వేణుగోపాల్ ప్రకటించడం విప్లవ శ్రేణులను విస్మయానికి గురిచేసిందన్నారు. సభ్యులు ఆయుధాలతో, నిధులతో సహా వచ్చి లొంగిపోవాలని చేసిన పిలుపు ఆయన గత సిద్ధాంతాలకు పూర్తి విరుద్ధమని విమర్శించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకించిన నాయకుడే ఇప్పుడు అదే వ్యవస్థలో అవకాశాలు వెతుక్కోవడం విప్లవ ద్రోహమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా మావోయిస్టు నిర్మూలన కార్యక్రమాల్లో భాగంగా రహస్య ఒప్పందాలు జరిగాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. అట్టడుగు వర్గాల ఆశయాల కోసం సాగిన పోరాటాన్ని వ్యక్తిగత ప్రయోజనాలకు తాకట్టు పెట్టారనే విమర్శలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం వేణుగోపాల్ పోలీసు నిఘా పరిధిలో జీవిస్తున్నారనే ప్రచారం జరుగుతోందని, మిగిలిన సహచరులను బయటకు రప్పించే సాధనంగా మారారనే విమర్శలు వస్తున్నాయని చెప్పారు. అడవుల్లో ఉన్నప్పుడు ప్రజల కష్టాల గురించి మాట్లాడిన నాయకత్వం ఇప్పుడు రాజీ బాట పట్టడం విచారకరమన్నారు. సుదీర్ఘ పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల త్యాగాలకు, కుటుంబాల కన్నీటి గాథలకు సమాధానం ఎవరు చెబుతారని ప్రశ్నించారు. ఉద్యమ చరిత్రను వ్యక్తిగత ప్రయోజనాలకు బలి చేసిన



నాయకత్వాన్ని ప్రజలు, చరిత్ర క్షమించవని ఎరుకల రాజన్న వ్యాఖ్యానించారు.

## కనీస వేతనాల సవరణపై కార్యదర్శికి వినతి



**అగ్ని ధార న్యూస్,(హైదరాబాద్):**

తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ డా. బి. జనక్ ప్రసాద్ కార్మిక శాఖ (లేబర్, ఎంప్లాయ్మెంట్, ట్రైనింగ్ అండ్ ఫ్యాక్టరీస్) నూతన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన హరిచందన దాసరి, ఐఏఎస్‌ను సోమవారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కనీస వేతనాల సవరణ అత్యవసరతను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు తక్షణ చర్యలు అవసరమని వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన హరిచందన దాసరి, కనీస వేతనాల సవరణ అంశాన్ని ప్రభుత్వం స్థాయిలో పరిశీలించి త్వరితగతిన అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ఎన్. రామచంద్రరావు జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు




**అగ్నిధార న్యూస్, ( రామగుండం):**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు జన్మదినం సందర్భంగా రామగుండంలోని తబిత ఆశ్రమంలో సోమవారం సేవా కార్యక్రమాలతో కూడిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీజేపీ రామగుండం ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆశ్రమంలోని చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. అనంతరం చిన్నారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమ అవసరాలను దృష్టిలో ఉంచుకుని బియ్యం, ఇతర నిత్యావసర సరుకులను అందజేశారు.

సంధ్యారాణి మాట్లాడుతూ సమాజంలోని నిరుపేదలు, అనాథ పిల్లల పట్ల సేవాభావంతో ముందుకు రావడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. బీజేపీ ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు. పార్టీ అభివృద్ధి, సంస్థాగత బలోపేతం కోసం ఎన్. రామచంద్రరావు చేసిన కృషి విశేషమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు తడగొండ నరసన్న, మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య, మెరుగు నరేష్ గౌడ్, బోడకుంటి సుభాష్, పరకాల మురళి గౌడ్, బియ్యాల మహేందర్, చిలువేరు కుమార్, సింగారం శ్రీకాంత్, సునాని లలిత్ తదితరులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

## జనగామ డివిజన్‌లో దొంగల హడావిడి

**తాళాలు వేసిన ఇళ్లలో వరుస చోరీలు**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆరవ డివిజన్ జనగామ ప్రాంతంలో ఇటీవల దొంగతనాలు పెరుగుతున్నాయని, వాటి నివారణకు పోలీసులు తక్షణ చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు తొడుపునూరి రమేశ్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ జనగామ డివిజన్‌లో గత కొద్ది రోజులుగా తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగలు చోరీలకు పాల్పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా ఇత్తడి సామానులు, గ్యాస్ సిలిండర్లు అపహరణకు గురవుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటివరకు నాలుగు ఇళ్లలో చోరీలు జరిగాయని, బాధితులు 8వ కాలనీలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. పోలీసులు విచారణ చేపట్టినప్పటికీ దొంగల ఆచూకీ లభించలేదని, దీంతో చోరీలు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జనగామ ప్రాంతం పోలీస్ స్టేషన్‌కు దూరంగా ఉండటంతో ఫిర్యాదులు తక్కువగా ఉంటాయని భావించి దొంగలు ఈ ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నారని అనుమానం వ్యక్తం చేశారు. డివిజన్‌లో ఉన్న సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయో లేదో పరిశీలించాలని, అవసరమైన చోట కొత్త కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే నిరంతర పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించి దొంగతనాల నివారణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆరవ డివిజన్ జనగామను టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి నుంచి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి మార్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## సత్యం గౌడ్ కుటుంబానికి హరీశ్‌రెడ్డి ఆర్థిక సాయం



**వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరామర్శ**

**అగ్నిధార న్యూస్,(రామగుండం):**

ప్రమాదంలో కాలును కోల్పోయిన పుట్నూర్ గ్రామానికి చెందిన పడాల సత్యం గౌడ్ కుటుంబానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాల్ల హరీశ్‌రెడ్డి అండగా నిలిచారు. వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆయన బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో సత్యం గౌడ్ ఒక కాలును కోల్పోయిన విషయం తెలుసుకున్న హరీశ్‌రెడ్డి వెంటనే స్పందించి కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పారు. ఫౌండేషన్ తరఫున రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా నిలవడమే వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు. గత కొన్నేళ్లుగా మానవసేవే మాధవసేవ అన్న భావంతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పుట్నూర్ గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఫౌండేషన్ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 29న ఏఐటీయూసీ ఆర్జీ-1 జనరల్ బాడీ సమావేశం

**జయప్రదం చేయాలని రంగు శ్రీను పిలుపు**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):**



సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆర్జీ-1 బ్రాంచ్ జనరల్ బాడీ సమావేశాన్ని ఈ నెల 29న సాయంత్రం 5 గంటలకు గోదావరిఖనిలోని భాస్కర్‌రావు భవన్‌లో నిర్వహించనున్నట్లు బ్రాంచ్ కార్యదర్శి రంగు శ్రీను తెలిపారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ సమావేశానికి ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి హాజరై సింగరేణిలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలపై మాట్లాడనున్నట్లు పేర్కొన్నారు. కావున ఆర్జీ-1 బ్రాంచ్ డెలిగేట్లు, ఆఫీస్ బేరర్లు, పిట్ కార్యదర్శులు, మైన్స్ సేఫ్టీ కమిటీ సభ్యులు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పోతారం భూముల సమస్య పరిష్కరించాలి



**లేనిపక్షంలో ఉద్యమం తప్పదని ఊట్ల శ్రీను హెచ్చరిక**

**అగ్ని ధార న్యూస్ ,(మంథని):**

ముత్తారం మండలం పోతారం గ్రామంలో సర్వే నంబర్ 59 భూముల విషయంలో జరిగిన అక్రమాలను వెంటనే విచారించి అర్హులైన సాగుదారులకు పట్టాలు మంజూరు చేయాలని మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీను డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌ను ప్రజావాణిలో కలిసి వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. గత 80 సంవత్సరాలుగా తమ తాతల కాలం నుంచి 48 మంది రైతు కుటుంబాలు సర్వే నంబర్ 59 భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నప్పటికీ, వారికి పట్టాలు ఇవ్వకుండా కొంతమంది అపరిచితులకు పట్టా పాస్‌బుక్కులు జారీ చేశారని ఆరోపించారు. నిజమైన అర్హులకు న్యాయం చేయకుండా భూమిలేని వారికి పట్టాలు ఇవ్వడం అన్యాయమని తీవ్రంగా ఖండించారు. వెంటనే జిల్లా కలెక్టర్, మంథని ఆర్డీవో, ముత్తారం ఎమ్మార్వో చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోతారం గ్రామానికి చెందిన 48 మంది రైతులు పాల్గొన్నారు. సమస్య పరిష్కారం కాకపోతే ధర్నాలు, ఆందోళనలు చేపడతామని తెలిపారు.

## పదోన్నతి పొందిన ఐఏఎస్ అధికారి నరహరికి ఘన సన్మానం



**అగ్నిధార న్యూస్,(రామగుండం):**

కేంద్ర ప్రభుత్వంలో జాయింట్ సెక్రటరీగా పదోన్నతి పొందిన సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరిని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం బసంత్‌నగర్‌లోని ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించారు. మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీగా విధులు నిర్వహించిన నరహరి ఇటీవల కేంద్ర ప్రభుత్వ ల్యాండ్ రిసోర్స్ డిపార్ట్‌మెంట్‌లో జాయింట్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లు తినిపించి, బొకే అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ అడిషనల్ సీఈవో మిట్టపల్లి రాజేంద్రకుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కృష్ణయ్య, జిల్లా కో-కన్వీనర్ ఆకునూరి బాల అంకుష్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కో-కన్వీనర్ పుల్లూరి మహేందర్, ఆలయ ఫౌండేషన్ సభ్యులు ఆర్నకొండ వెంకటేశ్వర్లు, రామంచ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని అదనపు కలెక్టర్‌కు వినతి

**17వ రోజు రిలే దీక్షలు కొనసాగింపు**

**అగ్నిధార న్యూస్,(రామగుండం):**

గోదావరిఖనిలోని జీఎం కార్యాలయం పక్కన అంబేద్కర్ విగ్రహ స్థలం వద్ద ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలనే డిమాండ్‌తో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం 17వ రోజుకు చేరాయి. దీక్షల అనంతరం ఎమ్మార్పీఎస్, మందకొంరమ్మ కాలనీ ప్రతినిధి బృందం జిల్లా అదనపు కలెక్టర్, రామగుండం మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని గత 17 రోజులుగా మున్సిపల్ కార్యాలయం పక్కన రిలే దీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇటీవల వరంగల్‌లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగను కలిసి సమస్యను వివరించామని తెలిపారు. భవిష్యత్తు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంద రవికుమార్, కన్నూరి ధర్మేందర్, మడిపల్లి దశరథం, కాశిపేట రాజయ్య, రెంటాల రాధా, కొంద్ర అరుణ, అంబాల అర్చన, కాజీపేట సదానందం, రాచర్ల రాజేశం, పుల్లూరు కొమురయ్య, అంబాల రాజ్‌కుమార్, ఈర్ల రవి, రామంచ సరోజన తదితరులు పాల్గొన్నారు.



## లేబర్ ఆఫీసర్ రఫీకి సన్మానం

**అగ్నిదార న్యూస్ పెద్దపల్లి):**



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లేబర్ ఆఫీసర్ రఫీకి సోమవారం ఘన సన్మానం నిర్వహించారు. దళిత బహుజన వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొంకూరి కైలాసం బోకే అందజేసి, శాలువా కప్పి సత్కరించారు. కార్యాలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిబ్బంది రఫీకి అభినందనలు తెలిపారు. ఆయన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో జాతీయ మానవత వెలుగు అవార్డు గ్రహీత దార మధు, జిల్లా మున్నూరుకాపు సంఘం సహాయ కార్యదర్శి ఐద తిరుపతి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టులందరికి అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని**

పెద్దపల్లి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి పైడాకుల బిక్షపతి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో అర్హులైన చిన్న పెద్ద పత్రికలలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికి అక్రిడేషన్ కార్డులు అందించాలని, గతంలో మాదిరిగా మండలాల్లో ఉన్న జర్నలిస్టులకు ఎస్ ఎస్ సి అర్హతతో లేదా సీనియార్టీ ఉన్న జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులను అందించాలని కోరారు. చిన్న పత్రికలకు పబ్లికేషన్స్ సెంటర్లలో మాత్రమే కాకుండా ఎంప్యానల్ ఉన్న చిన్నపత్రికలకు జిల్లా స్థాయిలో రెండు కార్డులు అందించాలన్నారు. మండలాల్లో ఎలాంటి వెరిఫికేషన్ లేకుండా వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ లను అందజేయాలని ప్రకటన ద్వారా కోరారు.

# అమర గాయని బెల్లి లలితకు అధికారిక గౌరవం కల్పించాలి

**డా. మార్శల్ దుర్గం నగేష్ డిమాండ్**

**అగ్ని ధార న్యూస్,(రామగుండం):**




తెలంగాణ ఉద్యమంలో పాటను ఆయుధంగా మలచి, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను అర్పించిన అమర గాయని బెల్లి లలితకు రాష్ట్ర ప్రభుత్వం తగిన అధికారిక గౌరవం కల్పించాలని సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్శల్ దుర్గం నగేష్ డిమాండ్ చేశారు. బెల్లి లలిత తెలంగాణ ఉద్యమ చరిత్రలో చెరగని ముద్ర వేసిన ధీర వనిత అని, ఆమె పాటలు వేలాది మంది యువతలో ఉద్యమ స్ఫూర్తిని నింపాయని పేర్కొన్నారు. సారా, గుట్కా వంటి సామాజిక రుగ్మతలపై కూడా ఆమె బలమైన స్వరం వినిపించారని తెలిపారు. ప్రజలు ప్రేమగా ఆమెను 'లేడీ గద్దర్'గా పిలిచేవారని గుర్తుచేశారు. 1999 మే 26న బెల్లి లలితను దారుణంగా హత్య చేసినా, ఆమె ఆశయాలను ఎవరూ అణచలేకపోయారని అన్నారు. ఆమె బలిదానం తెలంగాణ ఉద్యమానికి కొత్త ఉత్తేజాన్ని ఇచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి సంవత్సరాలు గడిచినా, అలాంటి ఉద్యమ యోధురాలికి ఇప్పటికీ తగిన గుర్తింపు లేకపోవడం బాధాకరమని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరుతూ పలు డిమాండ్లు చేశారు. బెల్లి లలిత జయంతి (ఏప్రిల్ 29), వర్ధంతి (మే 26)లను అధికారికంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని, భువనగిరి మరియు హైదరాబాద్‌లో స్మారక నిర్మాణాలు చేపట్టాలని, ఆమె జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని, ఆమె పేరుతో రాష్ట్ర స్థాయి సాంస్కృతిక పురస్కారం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ అమరుల త్యాగాలను మరవకుండా వారి ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డా. మార్శల్ దుర్గం నగేష్ పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు.

## అనారోగ్యంతో ఉన్న బొంకూరి మధును పరామర్శించిన ఐఏఎస్ అధికారి నరహరి



**అగ్ని ధార న్యూస్,(రామగుండం):**

అనారోగ్యంతో చికిత్స పొందిన సీనియర్ జర్నలిస్టు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధును కేంద్ర ప్రభుత్వ జాయింట్ సెక్రటరీ, సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి ఆదివారం సాయంత్రం గోదావరిఖనిలోని ఆయన నివాసంలో పరామర్శించారు. ఇటీవల అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందిన మధు ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా నరహరి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. నరహరితో పాటు హైకోర్టు సీనియర్ అడ్వకేట్ గొర్రె రమేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లి సతీష్, ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు, అడిషనల్ సీఈవో మిట్టపల్లి రాజేందర్ కుమార్, మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్, భయ్యగోని శ్రీనివాస్ గౌడ్, ఆకునూరి బాల అంకుష్, గద్దల శశిభూషణ్, జనగామ రాజనర్స్, దుబాసి బొందయ్య, బూడిద మహేందర్, గొర్రె నర్సింగరావు, పుల్లూరి మహేందర్, శనిగరపు పోచయ్య, కనకం గణేష్, శనిగరపు రామస్వామి, మూగల మహేష్, రామంచ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కిడ్నీ బాధితునికి అండగా ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వెల్దండ మండలం చౌదర్పల్లి గ్రామానికి చెందిన కాటమోనీ మహేష్ కిడ్నీ మార్పిడి చికిత్స నిమిత్తం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్. స్పందించి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, గ్రామ ఉప సర్పంచ్ దోబ్బల రాజీవ్ వీరబొమ్మ బుచ్చిబాబు ,వార్డు సభ్యులు తిరుపతయ్య, భరత్ మరియు మోహన్, స్వామి తదితరులు పాల్గొన్నారు కష్టకాలంలో సహాయం చేసిన ఉప్పల వెంకటేష్ కి ఈ సందర్భంగా మహేష్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది

## మహమ్మదాబాద్ మండలంలో సమీక్షా సమావేశం



**అదనపు కలెక్టర్: మధుసూదన్ నాయక్**

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:**

మండలంలో ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, గ్రామ శానిటేషన్ అంశాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ సూచించారు. మహమ్మదాబాద్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కూలీల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. ఇళ్లు నిర్మించని లబ్ధిదారులపై చర్యలు తీసుకుని పనులు వేగవంతం చేయాలన్నారు. గ్రామాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించేలా చూడాలని అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి ఏపీఎం నిర్మల పి ఆర్ ఏ ఈ ముతిన్ ఉపాధి హామీ అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా ఆర్ పి లతో మేయర్ సమీక్షా సమావేశం

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని27**

సోమవారం రోజున స్వచ్ఛ రామగుండంగా తీర్చిదిద్దడంలో మెప్మా ఆర్.పి.లు కీలక పాత్ర పోషించాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం మెప్మా ఆర్ పి లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చెత్త బయటపడవేసే వారి ఫోటో లు తీసి మున్సిపల్ అధికారులకు పంపించాలని, చెప్పినా వినకుండా చెత్త వేసినవారికి జరిమానా విధించాల్సిందేనని అన్నారు. స్వచ్ఛ రామగుండంగా తీర్చిదిద్దడానికి సలహాలు,సూచనలు స్వీకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎస్ ఇ గురువీర, ఇ .ఇ .పివి రామన్, , సెక్రెటరీ మహేశ్వర్ రెడ్డి ,మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.ం

## ట్రాన్స్‌ఫార్మర్ వద్ద అనుమానాస్పద మృతి



**గుర్తుతెలియని వ్యక్తి మృతి -- పోలీసులు వివరాల కోసం విజ్ఞప్తి**

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:**

మండలంలోని అన్నారెడ్డి పల్లి దారిలో సోమవారం మధ్యాహ్నం గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన కలకలం రేపింది. రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తాకడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే చనిపోయినట్లు సమాచారం. సుమారు 35--40 ఏళ్ల వయస్సు గల ఈ వ్యక్తి గులాబీ చొక్కా, ముదురు జీన్స్ ధరించి ఉన్నాడు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడి వివరాలు తెలియరాకపోవడంతో, ఎవరికైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని కోరుతున్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో రేషన్ డీలర్ పై కలెక్టర్ కు ఫిర్యాదు..

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**



తలకొండపల్లి మండలం, జూలపల్లి గ్రామంలో రేషన్ డీలర్ పాల్పడుతున్న అక్రమాలపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్న డీలర్ 'నాగులపల్లి వసంత'పై చర్యలు తీసుకోవాలని కోరుతూ, జూలపల్లి గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామస్థులు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం రంగారెడ్డి జిల్లా సివిల్ సప్లై అధికారి డి సి ఎస్ ఓ కె. వనజత కి, కందుకూరు ఆర్డీఓ ఎన్. జగదీశ్వర్ రెడ్డి కి మరియు తలకొండపల్లి తహసీల్దార్ రమేష్ కుమార్ పిర్యాదు అందజేశారు. ఈ కార్యక్రమంలో, సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్, ఉప సర్పంచ్ ఇంద్రాకంటి శ్రీశైలం గౌడ్, వార్డు సభ్యులు జగదీష్ గౌడ్,రాఘవేంద్ర, శోభ అశోక్, తిరుపతి, గోవర్ధన్, అశోక్,మధుసూదన్ రెడ్డి

తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

## నేడు కల్వకుర్తి నియోజక వర్గంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటన

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**



నేడు కల్వకుర్తి నియోజక వర్గంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నియోజకవర్గం లోనీ వివిధ కార్యక్రమాలలో పాల్గొననున్నారు కల్వకుర్తి మండల నిరుద్యోగ యువతకు అందుబాటులో నాల్గవ ఉచిత ఎస్సై కానిస్టేబుల్ శిక్షణ కేంద్రం ఉదయం 10:30 గంటలకు మున్సిపాలిటీలోనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభించనున్నారు అనంతరం వంగూర్ మండలం లోని పోల్కంపల్లి గ్రామంలో పోల్కంపల్లి ప్రీమియర్ లీగ్ ముగింపు కార్యక్రమానికి 5:30 హాజరు కానున్నారు. కావున,ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు శ్రేయోభిలాషులందరు హాజరుకలగాలరని మనవి.

## గౌ సమ్మాన్ ఆహ్వాన్ అభియాన్ కింద వినతి పత్రం ఎమ్మార్వో కి

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:, ఏప్రిల్ 27:**



గౌ సంరక్షణకు రాజ్యాంగ పరిరక్షణ కల్పించాలనే డిమాండ్‌తో "గౌ సమ్మాన్ ఆహ్వాన్ అభియాన్" కార్యక్రమం భాగంగా మహమ్మదాబాద్‌లో స్థానిక నాయకులు, కార్యకర్తలు కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రభుత్వానికి ప్రతి గ్రామం నుంచి సంతకాల సేకరణ తో పత్రాలతో పాటు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మూస నరసింహ, జిల్లా కౌన్సిల్ మెంబర్ కురువ కృష్ణ, బీజేపీ సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, నరేష్, గుల్ల శ్రీనివాస్, హరీష్, శివ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తలు తమ డిమాండ్లను వివరించిన వినతి పత్రాన్ని మహమ్మదాబాద్ మండల రెవెన్యూ అధికారి (ఎమ్మార్వో) విద్యాసాగర్ రెడ్డి కి అందజేశారు. మూస నరసింహ మాట్లాడుతూ గోవుల సంరక్షణ, అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని, అలాగే గోవులను జాతీయ జంతువుగా ప్రకటించి ప్రాముఖ్యత కలిగిన స్థాయికి చేర్చాలని వారు కోరారు. ఈ సందర్భంగా కురువ కృష్ణ మాట్లాడుతూ గోవుల పరిరక్షణ భారతీయ సంస్కృతి, ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైనదని పేర్కొన్నారు. ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకొని రైతులకు, గోశాలలకు అవసరమైన సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# బహుజన ఆశాజ్యోతి.. సేవా ప్రస్థానంలో నగేశ్ అజేయ శక్తి

**అంబేద్కర్ ఆశయాలే ఊపిరిగా సామాజిక యాత్ర**

**విద్య, వైద్యం, సేవా రంగాల్లో చెరగని ముద్ర**

**అణగారిన వర్గాల గొంతుకగా ఎదిగిన డా. మార్శల్ దుర్గం నగేశ్**

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని ఏప్రిల్ 27:**

నినాదాలు చేయడం సులభం.. వాటిని ఆచరణలో చూపించడం కష్టం. అలాంటి కష్టసాధ్య మార్గాన్ని ఎంచుకుని అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా రెండు దశాబ్దాలుగా నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న వ్యక్తి డాక్టర్ మార్శల్ దుర్గం నగేశ్. రామగుండం ప్రాంతంలో సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిన ఆయన ప్రస్థానం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది.

### అక్షరంతో ఆత్మవిశ్వాసం.. సమత గ్రంథాలయం

విద్యే నిజమైన విముక్తి మార్గమని విశ్వసించిన నగేశ్, యువత కోసం తన నివాసంలోనే 'సమత గ్రంథాలయం' ఏర్పాటు చేశారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు, నిరుపేద యువతకు ఇది విజ్ఞాన నిలయంగా మారింది. పుస్తకాలతో పాటు మార్గనిర్దేశం అందిస్తూ ఎన్నో మంది భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు.

### సమత సైనిక దళ్‌లో కీలక పాత్ర

బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను గ్రామాల నుంచి పట్టణాల వరకు చేర్చడంలో నగేశ్ ముందంజలో ఉన్నారు. సమత సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా దళిత, బహుజన వర్గాల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తున్నారు. యువతలో క్రమశిక్షణ, సామాజిక స్పృహ పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు.

### గుర్తింపులకు గౌరవం

ఆయన చేసిన సేవలకు అనేక అవార్డులు వరించాయి. అమెరికాలోని గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ 'దళిత సేవరత్న' పురస్కారం, పలు జాతీయ సంస్థల సత్కారాలు ఆయన సేవలకు నిదర్శనంగా నిలిచాయి.

### సేవే లక్ష్యంగా సమత ఫౌండేషన్

కేవలం మాటలకే పరిమితం కాకుండా 'సమత ఫౌండేషన్' ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కరోనా సమయంలో నిత్యావసర సరుకుల పంపిణీ, పేదలకు ఆర్థిక సాయం, అనాథలకు వివాహ సహకారం వంటి కార్యక్రమాలతో ప్రజల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు. సామాన్య కుటుంబం నుంచి ఎదిగి నేడు బహుజన యువతకు ఆదర్శంగా నిలిచిన నగేశ్ సేవా ప్రస్థానం మరింత ముందుకు సాగాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

